# కదలిక

1 భూమి యందున్న భ్రమణము నీవమ్మ
మా కొరకు ఋతువులై కదలివత్తువమ్మ
2 నీరు యందున్న ప్రవాహము నీవమ్మ
మమ్ము పోషించుటకై కదలుచుందువమ్మ
3 అన్ని దీపములయందు వెలుగు నీవమ్మ
మా దినములలో ప్రసరణ కదలిక నీవమ్మ
4 వాయువునందున బలము నీవమ్మ
మా ప్రాణముల కదలించుచుందువమ్మ
5 కదలిక లేని ఆకాశము వలె నుండి కూడ
అన్ని కదలికలకు ఆశ్రయము నీవమ్మ
6 మా హృదయములలో కదలిక నీవై యుండు
మమ్ము వదలి ఎపుడును కదలిపోకుమమ్మ
7 నిలకడ కదలికల రూపములనున్న
శివశక్తులు నీవై ఆశీర్వదించవమ్మ
8 నిలకడ సత్యము కదలిక శక్తి
నీ మాయా శక్తితో మమ్ము కాపడవమ్మ

- గట్టు నారాయణ గురూజీ